# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 397 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 28-3 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

**తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ కు మోడీ లేఖ**

న్యూఢిల్లీ, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
బంగ్లాదేశ్ 53వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక అధినేతకు లేఖ రాశారు. బంగ్లాదేశ్ 53వ జాతీయ దినోత్సవం జరుపుకున్న సందర్భంగా గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత ముహమ్మద్ యూనస్‌కు లేఖ ద్వారా శు భాకాంక్షలు తెలిపారు. ప్రధానంగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం అవిచ్ఛిన్న స్ఫూర్తిని భారతదేశం-బంగ్లాదేశ్

-మిగతా 2 లో

# డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా పోరాడుదాం

## డీ లిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేసే కుట్ర

- జనాభా ప్రాతిపదికన అంగీకరించే ప్రసక్తి లేదు
- 24 నుంచి 19 శాతానికి పడిపోనున్న దక్షిణాది ప్రాతినిధ్యం
- 11 ఏళ్లయినా ఏపీ విభజన మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు
- కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానంలో సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
డీలిమిటేషన్‌తో దక్షిణాదిని లిమిట్ చేయాలన్న కుట్రలో కేంద్రం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు ఇందుకు దోహదపడుతోందన్నారు. దీనిని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, కేవలం రాష్ట్రం

-మిగతా 2 లో







## ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

**కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లు**
**వెల్లడించిన కాగ్ నివేదిక ...**
**అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క**

హైదరాబాద్ మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తెలంగాణ అసెంబ్లీలో గురువారం కాగ్ నివేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు- కాగా,

-మిగతా 2 లో



## స్టాలిన్ బుట్టలో పడి కేంద్రం పై నిందలు

**డీలిమిటేషన్ తీర్మానాన్ని వ్యతిరేకించిన బీజేపీ**

హైదరాబాద్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అసెంబ్లీలో డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బీజేపీ వ్యిరేకించింది. ఈ తీర్మానంపై బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ స్పందించారు. శాసన సభలో ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనపై తీర్మానం ప్రవేశ పెట్టాడు.. దాని పై చర్చ చేస్తాం అంటే అవకాశం ఇవ్వడం లేదు.. డీ లిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోరాటం చేస్తామని అంటున్నారు.. ఇప్పుడు కొత్తగా కలవడం ఏంటి..? కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎప్పుడో కలిసిపోయాయి.. మొన్న చెన్నైలో ఇరు పార్టీలు వెళ్లి స్టాలిన్ వీపు గోకి వచ్చారు.. స్టాలిన్‌కు వీపు దురద

-మిగతా 2 లో



## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

- ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు
- నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

అమరావతి, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను

-మిగతా 2 లో

## 400 ఎకరాల వేలం ప్రక్రియను ఉపసంహరించుకోవాలి

**సీఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ**



హైదరాబాద్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం పక్రియను వెంటనే ఆపాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల

-మిగతా 2 లో

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

## మహిళలకు తులం బంగారం హామీ ఏమయ్యింది.



- దొడ్డు వడ్లకు కూడా 500 బోనస్ ఎక్కడ పోయింది
- బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి పెట్టింది
- ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో కేటీఆర్

హైదరాబాద్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కొండారెడ్డి పల్లి పోదామా.. కొడంగల్ పోదామా..? రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా వందశాతం రుణమాఫీ అయ్యిందని నిరుపిస్తారా..? అంటూ అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఒకవేళ రుణమాఫీ 100 శాతం పూర్తి అయినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ అసెంబ్లీలో సవాల్ విసిరారు. రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పలేదా..? మహిళలకు తులం బంగారం ఇస్తామన్న

-మిగతా 2 లో

## అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

**చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం**
**దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది**
**ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి

-మిగతా 2 లో




## టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

**మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి**

మహబూబ్‌నగర్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో క్యాడవర్ డాగ్స్ మృతదేహాల ఆచూకీని గుర్తించడానికి మరోసారి లోపలికి వెళ్లాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటిని నియమించింది. ఆయన ఇక్కడనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. గురువారం ఉదయం

-మిగతా 2 లో



# డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా పోరాడుదాం

(మొదటి తరువాయి)

యూనిట్‌గా మాత్రమే సీట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..జనాభా ప్రాతిపదికన నియోజక వర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతం 19 శాతానికి పడిపోయే ప్రమాదం ఉందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను నియంత్రించడానికి నియోజకవర్గాల పునర్విభజనను కేంద్రం వినియోగించుకుంటోంది. రాజకీయాలకు అతీతంగా దీనిపై ఒకే మాటపై నిలబడి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. అందుకే ఇవాళ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాం అని సీఎం పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభా నియంత్రణ శాపం కాకూడదన్నారు. డీలిమిటేషన్ వల్ల జనాభాను నియంత్రించిన రాష్ట్రాలు నష్టపోకూడదని, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలన్నారు. పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గ పునర్విభజన చేయాలన్నారు. అన్ని పార్టీలతో సంప్రదింపుల తర్వాతనే లోక్‌సభ సీట్ల పునర్విభజన చేయాలని సీఎం పేర్కొన్నారు. పునర్విభజన పారదర్శకంగా జరగాలి. జనాభా నియంత్రణ శాపం కాకూడదు. జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని అన్నారు.. దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కూడా పునర్విభన 25 ఏండ్లు వాయిదా వేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలనే ఆలోచన సరికాదు. కేంద్రమే నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారు. కేంద్రానికి తెలంగాణసభ నుండి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని అన్నారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం చెడిపోతుందని ఆనాడు ఇందిరా గాంధీ భావించారు. అందుకే చట్టాన్ని సవరించి పునర్విభజన చేశారు. ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన అంశం మళ్లీ చర్చకు రావడంతో దక్షిణాదిలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని సిఎం రేవంత్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరిగేలా కేంద్రం వ్యవహరిస్తే ఖచ్చితంగా మనం ఎదుర్కోవాలి. దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేశాయి. ఇకపోతే ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణలో నియోజకవర్గాలను పునర్విభజన చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మనపై వివక్ష చూపుతోందని 11 ఏళ్లుగా ఈ అంశాన్ని తొక్కిపెట్టిందని అన్నారు. 2026 జనాభా లెక్కింపు తర్వాతే చేపడతామని ఆనాడు పార్లమెంట్లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో రాజ్యాంగాన్ని సవరించి 2011 జనభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను 83 నుంచి 90కి పెంచారు. సిక్కింలో 2018లో కేబినెట్ రిజల్యూషన్ పాస్ చేసి ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలను ప్రజల ముందుంచేందుకే సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టామని సిఎం అన్నారు. రాజకీయాలకు అతీతంగా పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిద్దాం. అవసరమైతే పోరాటబాట పడుదాం. త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, కెకెల ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశానికి అందరూ రావాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నిజానికి డీలిమిటేషన్‌పై గందరగోళం నెలకొందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ డీలిమిటేషన్‌పై సమావేశం ఏర్పాటు- చేశామని వివరించారు. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించ బోమని తీర్మానం చేశామని, జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను దివంగత ప్రధాని వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారని గుర్తు చేశారు. డీలిమిటేషన్‌పై కేంద్రం ఇంకా నిర్ణయం తీసుకోలేదని కొందరు అంటున్నారని, జనాభా నియంత్రణపై కేంద్ర ఆదేశాలను దక్షిణాది రారరష్టాలుపాటించాయని, ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను నియంత్రించలేదన్నారు. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అందరూ ఒకే మాటపై ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలనే కొనసాగించాలి. అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలి. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. జనాభా ఆధారంగా చేసే నియోజకవర్గాల పునర్విభజనను అంగీకరించబోమని తీర్మానం చేశారు. జనాభా ఆధారంగా చేసే డీలిమిటేషన్‌ను వాజ్‌పేయీ కూడా వ్యతిరేకించారు. 24 శాతం ప్రాతినిధ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతున్నాయి. కేంద్రం నుంచి దక్షిణాది రాష్ట్రాలకు చాలా తక్కువ వస్తున్నాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్‌కు మాత్రం కేంద్రం పన్నుల్లో ఎక్కువ వాటా ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# వందశాతం రుణామఫీ నిరూపిస్తారా?

(మొదటి తరువాయి)

హామీ ఏమైందని ప్రశ్నించారు. దొడ్డు వడ్లకు కూడా క్వింటాకు రూ.500 వంద బోనస్ ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు.. కానీ ఎన్నికల తర్వాత మాట మార్చి కేవలం సన్న వడ్లకే ఇస్తామని కాంగ్రెస్ రైతులను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఉప్పు - నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని గౌరవించానని, అది నా సంస్కారం అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్కటి చెప్పదలచుకున్నా.. మీరు నేను చెన్నై మీటింగ్‌కు వెళ్లాం. అక్కడ మీరు ఒక ప్రతిపాదన పెట్టారు. నేను మీ పార్టీ వ్యక్తిని కాదు.. ఇక్కడ ఉప్పు నిప్పులాగా కొట్లాడుకుంటాం.. కానీ నేను మిమ్మల్ని గౌరవించి.. మా సీఎం చెప్పిన మాట కరెక్ట్ అని 33 శాతం కాదు 36 శాతం ఇవ్వొచ్చని చెప్పాను. ఎందుకంటే నాకు ఆ సంస్కారం ఉంది. ఎందుకంటే నీవు మా ముఖ్యమంత్రివి కాబట్టి.. హద్దులు, సరిహద్దులు దాటిన తర్వాత నిన్ను కాపాడాలి.. నిన్ను గౌరవించాలి.. అది నా బాధ్యత అని కేటీఆర్ తెలిపారు. అలాగే కేంద్రం చేస్తున్న అక్రమాలపై నిలదీయాల్సిందేనని అన్నారు. గత పదేళ్లుగా బిఆర్ఎస్ హయాంలోనూ కేంద్రంతో సఖ్యతగా ఉన్నా దక్కిందేమీ లేదన్నారు. ఓ స్త్రీ రేపు రా' మాదిరి కాంగ్రెస్ పరిపాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లారి లేస్తే ప్రజాపాలన అంటారు. కానీ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో.. మీ ప్రజా పాలనలో ప్రజాస్వామిక స్ఫూర్తి కూడా అంతే ఉంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్నరు. కానీ అత్తాకోడల్లకు పంచాయతీ పెట్టారు. తులం బంగారం, ఆసరా పెన్షన్ల కోసం అత్తాకోడళ్ల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పట్లో ఊర్లల్లో గోడల మీద రాసేది ఓ స్త్రీ రేపు రా అని.. ఇవాళ వీళ్ల పరిపాలన కూడా అట్లనే ఉంది. ఏది అడిగినా ఓ స్త్రీ రేపు రా.. మహిళలను కోటీశ్వరులను చేస్తారంటా.. ఎట్ల చేస్తారో తెలియదు కానీ.. 40 శాతం బడ్జెట్‌ను చూసిన తర్వాత ప్రజలకు అర్థమైంది వీళ్ల పాలన అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. రూ. 2500 కోసం ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారు. బంగారం అన్నారు.. లంకె బిందెలు దొరికినక ఇస్తారా..? కేసీఆర్ కిట్ బంద్ అయిపోయింది. న్యూట్రిషన్ కిట్ ఆగిపోయింది. బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా బంద్, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికులను మోసం చేశారు. ఇంచా చాలా ఉన్నాయి.. -క్రై-మ్ రేట్ పెరిగిపోతోందని డీజీపీనే స్వయంగా చెప్పారు. ప్రోటోకాల్ వయిలేషన్స్ కూడా జరుగుతున్నాయని కేటీ-ఆర్ పేర్కొన్నారు. హరీశ్‌రావు మీద పెట్రోల్ పోసి చంపేస్తా అని కాంగ్రెస్ నాయకుడు అంటడు.. కానీ చర్యలు, కేసులు ఉండవు. కానీ మా మీద కేసులు, చర్యలు ఉంటాయి. ఉద్యోగులకు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ పెండింగ్‌లో ఉన్నాయి. ఐఆర్ అంటే ఇప్పట్లో రాదు.. డీఏ అంటే దయచేసి అడగొద్దు.. పీఆర్సీ అంటే పనికి రాని చర్చలు అని ఉద్యోగులు అనుకుంటున్నారు. అలా పరిస్థితి అయిపోయింది. ఓల్డ్ పెన్షన్ స్కీం ఎప్పుడు తెస్తారో చెప్పాలి. వ్యవసాయ విస్తరణ అధికారులను, పోలీసులను సస్పెండ్ చేశారు.. ప్రజాపాలన ఇలా ఉందంటూ కేటీ-ఆర్ తీవ్రంగా విమర్శించారు. ఇక్కడ సభలో అంత ఫ్రస్టేషన్ ఉంటే కుదరదు. రంకెలు వేస్తామంటే కుదరదు. ప్రతిపక్షాల మీద మాటలతోని డైలాగులతో దాడి చేస్తా అంటే కుదరదు. పరిపాలన అంటే పంచ్ డైలాగులు కాదు. పరిపాలన అంటే మీరు చెప్పిన కష్టాలన్నీ ఉంటాయి. 2014లో కూడా కష్టాలతోనే ప్రారంభించాం. అన్ని సెట్ చేసుకుంటూ ఇక్కడి దాకా వచ్చాం.. కక్ష సాధింపు లేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. మరి ఎందుకు బీఆర్ఎస్ పథకాలు, ప్రాజెక్టులు రద్దు చేశారు. అప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో టెండర్ అయిపోయింది. కానీ కోపంతో రద్దు చేశారు. ఫార్మా సిటీలు వద్దన్నారు.. ఫార్మా విలేజ్‌లు ముద్దన్నారు. ఏమైంది..? కొడంగల్‌లో ఏం జరిగింది. ఈ విషయంలో సీఎంది తప్పు కాదు.. బిజీగా ఉంటారు. లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టాలనుకున్నప్పుడు మీ సోదరుడితోనో.. మీ నాయకులతో మాట్లాడి ఒప్పించి ఉండాల్సిండే. లగచర్ల రైతుల ధర్నాలు, రాస్తారోకోలు పట్టించుకోలేదు. ఆఖరికి అధికారులు పోతే లొల్లి యింది. దాన్ని మాకు అంటగడితే ఎలా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఎవరు ఏమనుకున్నా సరే.. తెలంగాణ జాతిపిత కచ్చితంగా కేసీఆరే.. బూతుపిత రేవంత్ రెడ్డినే అవుతారు అని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రికి ఎవరో ఏకే47 గురించి చెప్పారు. ఎవరో కాల్చి చంపారంట..? ఏకే47 తో పాటు తుపాకుల గురించి ఆయనకు తెలిసినంత మాకు తెల్వది. తెలంగాణ ఉద్యమంలో ప్రజల మీదకు తుపాకి తీసుకుపోయిన రైఫిల్ రెడ్డి ఆయన. అసలు ఎవరు ఎవర్ని చంపి అధికారం లాక్కున్నారు..? పాపం పాత కాంగ్రెసోళ్లను అందర్నీ ఖతం చేసి ఆయన పదవి లాక్కుని ఇవాళ మమల్ని అంటే ఎలా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అంట.. అట్టర్ ఫ్లాప్ సినిమాకు అట్టహాసంగా శత దినోత్సవం చేసినట్ట- విఫల పాలనకు విజయోత్సవాలు నిర్వహించారు. అని కేటీఆర్ పేర్కొన్నారు.

## టన్నెల్‌లోపలికి వెళ్లిన క్యాడవర్‌డాగ్స్

(మొదటి తరువాయి)

10 గంటలకు ఆయన సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయక బృందాలు నిరంతరాయంగా కృషి చేస్తున్నాయని, రోజుకు మూడు షిఫ్టులుగా 600 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సహాయక బృందాల మధ్య సమన్వయంతో టన్నెల్‌లో ఉన్న మట్టి, టీబీఎం భాగాలు, ఊట నీటిని తొలగిస్తూ సహాయ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వెలువడిన వ్యర్థ పదార్థాలను లోకో ట్రైన్ ద్వారా తరలించడంతో పాటు, అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా నీటిని బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక సిబ్బందికి అవసరమైన ఆహారం, వసతి, ఆరోగ్య సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు కేరళకు చెందిన ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్‌ను గురువారం ఉదయం 11 గంటలకు టన్నెల్‌లోకి పంపినట్లు శివశంకర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, మేజర్ డాక్టర్ విజయ్ కుమార్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు, ఎన్‌డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిరణ్ కుమార్, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎన్.చంద్ర, హైడ్రా అధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, క్యాడవర్ డాగ్ ప్రతినిధి బృందం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

(మొదటి తరువాయి)

సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ, దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు.

## బంగ్లాకు జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు

(మొదటి తరువాయి)

సంబంధాలకు పునాదిగా అభివర్ణించారు. ఆ దేశ స్థాపనలో భారతదేశం పాత్రను బంగ్లాదేశ్‌కు గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో షేక్ ముజిబురాహ్మాన్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్న సమయంలో లేఖలో విముక్తి యుద్ధం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. షేక్ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ మహమ్మద్ బంగ్లాదేశ్ లో అధికారం చేపట్టిన నాటి నుంచి ఆ దేశంలో హిందువులపై హింస చర్చనీయాంశంగా మారింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారిక నివేదికల ప్రకారం, ఆగస్టు 2024 నుంచి ఫిబ్రవరి 2025 మధ్య బంగ్లాదేశ్‌లో మైనారిటీ-లుగా ఉన్న హిందువులపై 2,374 కి పైగా హింసాత్మక దాడులు జరిగాయంటేనే పరిస్థితి తీవ్రత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ కారణంగానే చిరకాల మిత్రులైన భారత్, బంగ్లాల మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. ఇలాంటి సమయంలో స్నేహ హస్తం అందించేందుకు ఇండియా ఎల్లప్పుడూ సిద్ధమనే సంకేతం పంపిస్తూ లేఖ రాయడం విశేషం.

## ఐదేళ్లలో 4 లక్షల 3వేల 664 కోట్ల అప్పులు

(మొదటి తరువాయి)

చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లు-గా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం ఎఇః పరిధి పెరిగినట్లు- తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు- ఖర్చు చేసినట్టు- కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45??? సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు- రూ49,977 కోట్లు-ని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు- చెల్లింపులు జరిగాయని, 11??? పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లు-గా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లు-గా కాగ్ నివేదికలో వెల్లడైంది.

## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

(మొదటి తరువాయి)

తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## స్టాలిన్ బుట్టలో పడి కేంద్రం పై నిందలు

(మొదటి తరువాయి)

పెట్టడానికి కారణం ఉంది.. వచ్చే కొద్ది రోజుల్లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. కాబట్టి స్టాలిన్ డీ లిమిటేషన్ పై చర్చ పెట్టాడు.. కానీ మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలు ఉంటే ఇక్కడ పని చేయడం మానేసి స్టాలిన్ వీపు గోకడానికి వెళ్ళారు.. డీ లిమిటేషన్ ఎవరికీ తెలియకుండా ఏమైనా చాటుగా చేస్తారా? డీ లిమిటేషన్ వల్ల ఏదో నష్టం జరగబోతున్నట్లు ప్రచారం చేస్తున్నారు.. వారి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతని పక్కదారి పట్టించేందుకు మోడీపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు.. బీజేపీకి దేశంలోని అన్ని ప్రాంతాలు సమానమే.. అన్ని ప్రాంతాల్లో ప్రజలు మాకు సమానమే.. ఎక్కడా కూడా ఎలాంటి నష్టం ఉండబోదని కేంద్ర మంత్రులు బహిరంగంగా చెబుతున్నారు.. జిల్లాలను విభజించిన విషయం బీఆర్ఎస్ మరిచి పోయిందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. మిగతా బీజేపీ ఎమ్మెల్యేలు సైతం ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు.


## 400 ఎకరాల వేలం ప్రక్రియను ఉపసంహరించుకోవాలి



(మొదటి తరువాయి)

భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## తెలుగు పంచాంగం 28/3/2025 శుక్రవారం



సూర్యోదయం - సూర్యాస్తమయం:
సూర్యోదయం: 6:16
సూర్యాస్తమయం: 6:25
తిథి:
కృష్ణ పక్ష చతుర్దశి - మధ్యాహ్నం 3:22 నుండి మార్చి 29 సాయంత్రం 5:06 వరకు
నక్షత్రం:
పూర్వాభాద్ర - మధ్యాహ్నం 2:39 నుండి మార్చి 29 సాయంత్రం 5:14 వరకు
అశుభ సమయాలు (దోష కాలాలు):
రాహుకాలం: ఉదయం 10:48 నుండి 12:19 వరకు
యమగండం: ఉదయం 3:21 నుండి 4:52 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 8:37 నుండి 9:26 వరకు
మధ్యాహ్నం 1:59 నుండి 2:47 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 12:47 నుండి 2:32 వరకు
శుభ సమయాలు (శుభ ముహూర్తాలు):
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:57 నుండి 12:47 వరకు
అమృతకాలం: రాత్రి 10:35 నుండి 12:21 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:37 నుండి 5:26 వరకు

# రంజాన్ తోఫాను అందించడం ఆదర్శనీయం

-బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్
-రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకులు చెర్క శివ సహకారంతో తోఫా పంపిణీ చేయడం పట్ల అభినందనలు



**షాద్ నగర్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంజాన్ పర్వ మాసాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ 10 వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు చెర్క శివ ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను ఇవ్వడం ఆదర్శనీయమని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేసిన అనంతరం మాట్లాడారు. ముస్లింల అత్యంత పవిత్ర మాసమైన రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని, అల్లా కృప వల్ల తెలంగాణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రంజాన్ మాసంలో తోటి ఇస్లాం మిత్రులకు దానధర్మాలు చేయడం ఆనవాయితని, తమకు తోచిన విధంగా సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకుడు శివ తోఫా పంపిణీకి ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్. నటరాజ్, నాయకులు యుగంధర్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చిన్న యాదగిరి, సాదిక్, బిలాల్, అష్రఫ్, అజహార్, నిజాం, మహమూద్, భిక్షపతి, సందీప్ సింగ్, రాఘవేందర్, పవన్ సింగ్, నవీన్ దుమ్మని, రహమత్ అలీ, వినోద్, సాయి యాదవ్, మంగ శ్రీశైలం, మల్లేష్, మధు, రాజశేఖర్, పాండు, మూర్తి, రఘు తదితరులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణాలు... గ్రామాల అభివృద్ధికి నిలయాలు

-పిట్టల గడ్డ తండాలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం
-ఆంజనేయ స్వామి విగ్రహ దాత ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**ఫరూక్ నగర్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేవాలయ నిర్మాణాలు గ్రామాల అభివృద్ధికి నియాలు అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని కందివనం గ్రామం వద్దగల పిట్టల గడ్డ తండాలో తండా వాసులు నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణాన్ని చేపట్టారు. దేవాలయ నిర్మాణానికి సంబంధించి దేవాలయంలో ప్రతిష్టింప చేయడానికి కావలసిన విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చారు. విగ్రహానికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి విరాళం ఇచ్చినందుకు తండావాసులు సంతోషం వ్యక్తం చేశారు. శాసనమండలిలో సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డికి బదులుగా మాజీ ఎంపిటిసి కట్న మాధవి రవీందర్, మొగిలిగిద్ద గ్రామ నాయకుడు గుట్ట రాజు తదితరులు పాల్గొని విగ్రహ విరాళాన్ని తండా వాసులకు అందించారు. ఈ కార్యక్రమంలో తండా వాసులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- ఎస్సై మాధవ రెడ్డి



**కల్వకుర్తి, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరికీ ఐదు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ కావ్య గురువారం తీర్పు వెలువరించారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై మాధవ రెడ్డి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిలో తర్నికంటి మల్లేష్(జంగారెడ్డి పల్లి గ్రామం),దుబ్బ దేవేందర్(వీరన్నపల్లి గ్రామం, తలకొండపల్లి మండలం) చెందిన అనే ఇద్దరు వ్యక్తులను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఐదు రోజుల జైలు శిక్ష తో పాటు 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు తాగి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎస్సై తెలిపారు.తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఐక్యత ఫౌండేషన్ అధ్వర్యంలో ముస్లిం సోదరులు పండ్లు పంపిణీ



**కడ్తాల్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల పరిధిలోని రావిచేడ్, కడ్తాల్, న్యామతపూర్, కర్కల్ పహాడ్, , సరికొండ, ముద్విన్ ఎక్వాయిపల్లి మొదలగు గ్రామాలలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముస్లిం సోదరులకు ఖర్జూర పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిం చారు. రంజాన్ పండగ అందరికి సంతోషాన్ని అందించాలని మనసారా కాంక్షిస్తూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రావిచెడ్ గ్రామ మాజీ సర్పంచ్ విఠలయ్య గౌడ్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, స్థానిక మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**కడ్తాల్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో గురువారం రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ టి.శేఖర్, ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ సిరోలి పంతునాయక్, ఈఓ స్నేహలత ఆధ్వర్యంలో 60 రోజుల హుండీ లెక్కింపులో భాగంగా పన్నెండు లక్షల ఒక వేయి ఐదువందల అరవై ఏడు రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ భాస్కర్, వి. అరుణ్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరి, సిబ్బంది పి. కృష్ణ, బి.చంద్రయ్య, జి.రాములు, ఇ.శ్రీనివాస్ కెనరా బ్యాంక్ సిబ్బంది, పోలీసు అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు ముందస్తు అరెస్టు




**యాచారం,మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిపిఎం పార్టీ ఆద్వర్యంలో ఫార్మాసిటీ వ్యతిరేకంగా పాదయాత్ర చేయనున్న సిపిఎం నాయకులను హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సంద్భంగా సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ మాట్లాడుతూ... అనుమతులు లేవని అరెస్టులతో ఫార్మా సిటీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. రాబోయే రోజుల్లో రైతులు, రైతు కూలీల తరుపున ప్రభుత్వానికి తగిన సిపిఎం పార్టీ ముందుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల కమిటీ సభ్యుడు ముచ్చర్ల లాజర్ , మేడిపల్లి శాఖ కార్యదర్శిలు... అలంపల్లి యాదయ్య గడ్డం కుమార్.వడ్డేమోని భూషణ్.ఆలంపల్లి పెంటయ్య ఉన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్

- ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి మున్సిపాలిటీలోని 8వ వార్డు లో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి సహకారంతో డీఎంఎఫ్టీ నిధుల ద్వారా మంజూరైనా సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రారంభించారు .వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కాలనీ వాసులకు వివరించారు.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.మాజీ కౌన్సిలర్ లక్ష్మి చిన్న రామిరెడ్డి కాలనీ లో మిగిలి ఉన్న పనులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లి త్వరగా పూర్తి చేయాలని ఆనంద్ కుమార్ ను కోరారు.వార్డులో జరుగుతున్న పనుల పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, కోట్ల రామకృష్ణ,లక్ష్మయ్య,ఖాదర్,హుస్సేన్ లక్ష్మారెడ్డి, సంతు యాదవ్, కాంట్రాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫించన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు వికలాంగులు ....



**ఇబ్రహీంపట్నం,మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
యాచారం మండల పరిధిలోని నక్కర్త - మేడిపల్లి గ్రామంలో పెన్షన్ కోసం వృద్ధులు దివ్యాంగు లు వితంతువులు ఒంటరి మహిళలు ఎదురుచూస్తూ ఉన్నారు . కొందరు మహిళలు రెండు నెలలు పూర్తి అయినది పెన్షన్ తీసుకోక ఈ నెల మాకు పెన్షన్ ఇవ్వకపోతే పెన్షన్ పోతాదని భయాందోళనకు గురవుతున్నారు మేడిపల్లి పోస్ట్ ఆఫీస్ అధికారులు స్పందించి వృద్ధులను వికలాంగులను ఇబ్బందులు లేకుండా పింఛన్ ఇవ్వాలని వారు కోరుతున్నారు. మరియు మేడిపల్లి పోస్ట్ ఆఫీస్ గ్రామానికి దూరంగా ఉండటంతో పెన్షన్ దారులు ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు. అధికారులు స్పందించి కనీసం వారికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని మరియు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెన్షన్ ఇవ్వాలని కోరుచున్నారు.

## సబ్‌మెరైన్ మునిగి ఆరుగురు మృతి



**హైదరాబాద్ మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఈజిప్టులోని రేవు నగరమైన హుర్ఘడలో విషాదం చోటుచేసుకుంది. ఎర్ర సముద్రంలో పర్యటించడానికి వెళ్లిన పర్యాటకుల సబమెరైన్ మునిగిపోయింది. ఈ ప్రమాద సమయంలో సబ్‌మెరైన్‌లో దాదాపు 40 మంది ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వారిలో 6 మంది మృతి చెందారు. మరో తొమ్మిది మందికి గాయాలు కాగా.. వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# శిశువుల పోషణ సమస్యలు - సమగ్ర దృక్పథం

శిశువుల ఆరోగ్యానికి సరైన పోషణ అనేది ఎంతో కీలకం. శిశువుల ప్రాథమిక అభివృద్ధి కోసం తల్లి పాలు అత్యుత్తమ ఆహారంగా పరిగణించబడతాయి. అయితే, తల్లిపాలతోపాటు బిడ్డలకు ఎదురయ్యే కొన్ని సాధారణ పోషణ సమస్యలను గుర్తించి వాటికి సమర్థవంతంగా పరిష్కారం కనుగొనడం ముఖ్యమే.

**తిన్న తర్వాత వాంతులు - కారణాలు మరియు పరిష్కారాలు**

పాలు తాగిన తర్వాత కొన్ని శిశువులకు వాంతులు రావడం తరచుగా కనిపించే సమస్య. ఇది ఎక్కువగా గ్యాస్ట్రోఎసోఫాజియల్ రిఫ్లక్స్ ( Gastroesophageal Reflux ) కారణంగా జరుగుతుంది. శిశువుల తిన్న ఆహారం ఈసోఫాగస్‌లోకి తిరిగి రావడం వల్ల వాంతులు కలుగుతాయి. ఇది సాధారణంగా ప్రమాదకరంగా ఉండదు, కానీ తరచుగా జరుగుతున్నప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి.

**ఈ సమస్యను తగ్గించడానికి:**

ప్రతి ఫీడ్ తర్వాత 15–30 నిమిషాలు శిశువుకు బర్పింగ్ (Burping) చేయడం అవసరం.

వాంతులు అధికంగా ఉన్నప్పుడు, లేదా శిశువు అసహనంగా ఉండేటప్పుడు వైద్యులను సంప్రదించాలి.

మరో సాధారణ సమస్య గ్యాస్ట్రోకోలిక్ రిఫ్లెక్స్ (Gastrocolic Reflex), అంటే పాలు తాగిన వెంటనే మల విసర్జన. ఇది సాధారణ ప్రక్రియే అయినప్పటికీ, మల విసర్జనలో మార్పులు లేదా అసహజ లక్షణాలు కనిపించినప్పుడు వైద్య సలహా తీసుకోవాలి.

**పౌడర్ పాలు -అపోహలు మరియు నిజాలు**

తల్లి పాలకు ప్రత్యామ్నాయంగా పౌడర్ పాలు వాడటం కొన్నిసార్లు అవసరం కావొచ్చు. అయితే, పౌడర్ పాల వల్ల అలర్జీలు, జలుబు, దగ్గు, మరియు శ్వాసకోశ సమస్యలు కలుగుతాయి. అందుకే, అనివార్య పరిస్థితుల్లో మాత్రమే పౌడర్ పాలను ఉపయోగించాలి. సాధ్యమైనంత వరకు తల్లి పాలనే అందించడం శ్రేయస్కరం.

**శిశువుల చర్మ సంరక్షణ మరియు వాతావరణం ప్రభావం**

శిశువుల చర్మం చాలా సున్నితంగా ఉండడంతో సరైన సంరక్షణ అవసరం.




-ప్రతి స్నానానికి తరువాత మాయిశ్చరైజర్ ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది.

వేసవి కాలంలో శిశువులకు బాగా వేడిచేయకుండా ఉండేందుకు, తేలికపాటి కాటన్ వస్త్రాలు ధరింపజేయాలి.

గరిష్ఠ వేడిలో లేదా ఎయిర్ కండిషనర్‌లో ఎక్కువసేపు ఉంచడం వల్ల శిశువుల శరీర ఉష్ణోగ్రత అసంతులితమవుతుంది. కాబట్టి, మితమైన ఉష్ణోగ్రతలోనే ఉంచాలి.

**తిన్న ఆహార పరిమాణం మరియు ఫీడింగ్ పద్ధతి**

శిశువుల ఆరోగ్యానికి తగినపాటు పాల అందించడం అత్యంత ముఖ్యం.

ప్రతి రెండు గంటలకు ఒకసారి పాలు తాగించాలి.

రోజుకు 8 నుండి 12 సార్లు ఫీడింగ్ ఇవ్వడం శ్రేయస్కరం.

తగిన మోతాదులో పాలు తాగకపోతే చక్కెర స్థాయిలు తగ్గి మూర్ఛ వ్యాధి రావడం వంటి తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయి.

**శిశువుల ఆరోగ్యానికి హెచ్చరిక సంకేతాలు**

తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుల సలహా తీసుకోవాలి:

-నీరసం, చురుకుదనం లేకపోవడం

-తినే అలవాటు తగ్గడం

-మూత్రం తగ్గడం లేదా గాఢమైన పసుపు రంగులో ఉండడం

-అధిక జ్వరం

-వేగంగా శ్వాస తీసుకోవడం (డొక్కలు ఎగురుతున్నట్లు)

-తలనొప్పి లేదా శరీరం నడుమ ఉండే పూర్వ ఫాంటనెల్ ( Fontanelle ) దిగిపోవడం - ఇది తీవ్ర నిర్జలీకరణ సంకేతం.

**తల్లి పాలను మెరుగుపరిచే ఆహారాలు**

-తల్లి పాల ఉత్పత్తి పెరగడానికి తగిన ఆహారం మరియు జీవనశైలి మార్పులు అనుసరించడం అవసరం.

-ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్, బ్రౌన్ రైస్, చేపలు, మటన్ వంటి పోషకాహారాలు తీసుకోవాలి.

-తల్లి పాల ఉత్పత్తిని పెంచేలా డోంపెరిడోన్ (10%mg ) లేదా మెటోక్లోప్రమైడ్ వంటి మాత్రలు వైద్య సలహా మేరకు తీసుకోవచ్చు.

-తల్లులు రోజుకు 2–3 లీటర్ల నీటిని తాగడం కూడా ఎంతో ప్రయోజనకరం.

శిశువుల ఆరోగ్య సంరక్షణకు సమగ్ర దృక్పథం అవసరం. తల్లి పాలను ప్రోత్సహించడం, సరైన తినింపు విధానాలు అనుసరించడం, మరియు ఆరోగ్య సమస్యలకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు. శాస్త్రీయంగా ఆధారితమైన పరిజ్ఞానం మరియు సమయానికి తీసుకునే నిర్ణయాలు శిశువుల ఆరోగ్య భద్రతను సమర్థవంతంగా కాపాడతాయి.

వ్యాసకర్త
డాక్టర్. అభిజ్ఞ

# మహబూబ్ నగర్‌లో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలి

## - ఎంపీ డీకే అరుణ

**మహబూబ్ నగర్, మార్చి 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి) ఏర్పాటు చేయాలని ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం లోక్‌సభలో జీరో అవర్‌లో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఆమె, మహబూబ్ నగర్‌లో ట్రిపుల్ ఐటీ స్థాపన వల్ల ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని అన్నారు. ట్రిపుల్ ఐటీ ఏర్పాటుతో పాలమూరు ప్రాంతానికి మేలుకలుగుతుందని ఆమె పేర్కొన్నారు. పరిశ్రమలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ట్రిపుల్ ఐటీ స్థాపన జరిగితే యువతకు మెరుగైన విద్యతో పాటు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. 'మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో అనేక పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేస్తే యువతకు అధునాతన టెక్నాలజీపై శిక్షణ లభించడంతో పాటు, పరిశ్రమలకు నైపుణ్యవంతులైన మానవ వనరులు అందుబాటులోకి వస్తారు. ఈ నిర్ణయం ద్వారా మహబూబ్ నగర్ సమగ్రంగా అభివృద్ధి చెందుతుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఔత్సాహికులకు కొత్త అవకాశాలు దొరుకుతాయి. ట్రిపుల్ ఐటీలు జాతీయ స్థాయిలో విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహాన్ని అందించడంతో పాటు, వాటిని ఆచరణలో పెట్టే అవకాశం కల్పిస్తాయి," అని ఆమె తెలిపారు.



అంతేకాదు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు ట్రిపుల్ ఐటీ స్థాపన ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని పేర్కొన్నారు. కొత్త ఆలోచనలకు పునాది వేసేలా ఈ సంస్థలు మారుతాయని, ఇది పాలమూరు యువత భవిష్యత్తును మెరుగుపర్చేలా సహాయపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని లోక్‌సభ స్పీకర్ ద్వారా కేంద్ర విద్యాశాఖ మంత్రిని దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ డీకే అరుణ తెలిపారు. మహబూబ్ నగర్‌లో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. "మహబూబ్ నగర్‌లో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతానికి కొత్త రూపు రానుంది. యువత భవిష్యత్తును నిర్మించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. కేంద్ర ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి త్వరగా నిర్ణయం తీసుకోవాలి," అని డీకే అరుణ కోరారు.

# నేటి నుంచి ఉక్కు కాంట్రాక్టు కార్మికుల సమ్మె

## స్టీల్‌ప్లాంట్ యాజమాన్యంతో చర్చలు విఫలం

**ఉక్కునగరం మార్చి 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఉక్కు యాజమాన్యం, అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నడుమ చర్చలు విఫలమయ్యాయి. 'ఎట్టి పరిస్థితిల్లో కాంట్రాక్టు కార్మికుల తొలగింపు తప్పదు' అని ఉక్కు యాజమాన్యం చెప్పడంతో తుదకు శుక్రవారం నుంచి కార్మికులు సమ్మెకు దిగక తప్పలేదు. అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు గురువారం రాత్రి 9:30 వరకూ చర్చలు జరిపినప్పటికీ ఎలాంటి ప్రయోజనమూ లేకపోవడంతో కార్మికులు 'సమ్మె' నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల తొలగించిన 248 మంది కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, మెడికల్ టెస్ట్‌ల పేరిట తొలగింపులు ఆపాలని కార్మికులు కోరుతున్నారు. అదే విషయాన్ని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వాలని కోరడంతో యాజమాన్యం తొలుత సమయం కోరింది. చివరకు పై నుంచి ఒత్తిడి మేరకు రాసి ఇవ్వలేమని చెప్పడంతో చర్చలు విఫలమయ్యాయి. 30 శాతం, 20 శాతం కాంట్రాక్టు లేబర్ తొలగింపును ఆపాలని కోరినప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నెల 11న రీజనల్ లేబర్ కమిషనర్‌తో జరిగిన చర్చలను సైతం యాజమాన్యం తుంగలో తొక్కింది. తమ డిమాండ్స్‌కు ఒప్పుకుంటే సమ్మెను విరమించు కుంటామన్న మాటలను సైతం యాజమాన్యం పట్టించుకోలేదు. దీంతో శుక్రవారం నుంచి సమ్మెకు దిగుతున్నామని, ప్రతి కార్మికుడూ పాల్గొనాలని కార్మిక సంఘాల నేతలు కోరారు. సమ్మెలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్టీల్ హెచ్‌ఒడి కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని, అనంతరం పాదయాత్రగా ఉక్కు అడ్మిన్ బిల్డింగ్‌కు చేరుకుంటామన్నారు.




# పాఠకులకు గమనిక:




**మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.**

**మమ్మల్ని సంప్రదించడానికి:**


**ఇమెయిల్:** neelagiriexpress@gmail.com

**సంప్రదింపు నెంబర్: 9705770909**

**మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.**

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు



**ఇబ్రహీంపట్నం,మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి శుక్రవారం రోజున పర్యటన వివరాలు ఉదయం 10:00 గం లకు మంచాల మండలం -నోముల గ్రామం లో పిఎసిఎస్ ప్రాంగణ స్థలానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులక శంకుస్థాపన. 10:30 ని లకు ఆరుట్ల గ్రామం లోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నూతన కూరగాయలమార్కెట్ షెడ్డుల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 11:30 ని లకు తుర్క యాంజాల్ లోని FSCS తుర్క యాంజాల్ రైతు సేవా సహకార సంఘం సర్వ సభ్య సమావేశం. సాయంత్రం 6:00 గం లకు వైష్ణవి గార్డెన్స్(ఇబ్రహీంపట్నం)లో ఇఫ్తార్ విందు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. కావున ఇట్టి కార్యక్రమం లో నియోజికవర్గం లోని,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముచ్చర్ల సంపత్ తెలిపారు .

# బీసీ హక్కుల కోసం బీసీ సేన ఐక్యంగా ముందుకు

## షాద్ నగర్‌లో బీసీ సేన సమావేశం..



**షాద్ నగర్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ బీసీ సేన కార్యాలయంలో, బీసీ సేన నియోజకవర్గ సమావేశం బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షుడు చంద్ర శేఖర్ అప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, బీసీ వర్గాల సామాజిక, రాజకీయ అభ్యున్నతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ, బీసీ హక్కుల పరిరక్షణ, ప్రగతికి బీసీ సేన అన్ని స్థాయిల్లో కృషి చేస్తోందని, ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ ఒకే తాటిపై రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,కోశాధికారి చందూలాల్,పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, యువత ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి రవి మల్కాపూర్,బీసీ టౌన్ యూత్ పద్మ వెంకటేష్,అసెంబ్లీ మహిళా అధ్యక్షులు వరలక్ష్మి,టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి ప్రధాన కార్యదర్శి సౌజన్య,ప్రచారక్ కార్యదర్శి మమత,ఉపాధ్యక్షులు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు భవిష్యత్తులో బీసీ హక్కుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించేందుకు ఈ సమావేశంలో చర్చించబడింది..

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఆహార ఉత్పత్తిలో భారత దేశం భవిష్యత్తులో అగ్రభాగాన నిలుస్తుంది

-వ్యవసాయ రంగం రాబోవు కాలంలో అన్ని రంగాలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది

-మాజీ మంత్రి సింగిరెడ్డి రంగారెడ్డి




**వనపర్తి,మార్చి 27( నీలగిరి ఎక్స్ ప్రెస్):** వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల(పెద్దగూడెం,వనపర్తి)ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వసతుల విషయములో వారు ఎదుర్కొంటున్న సమస్యలు విని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా ఇచ్చి రాబోవు కాలంలో మళ్ళీ కె.సి.ఆర్ ప్రభుత్వం వస్తుందని ప్రత్యేక దృష్టి సారించి వ్యవసాయ కళాశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగానిరంజన్ రెడ్డి మాట్లాడుతూనేను వ్యవసాయ పక్షపాతినని వ్యవసాయ రంగం భవిష్యత్తులో అన్ని రంగాలకు మార్గదర్శనం అవుతుందని బావించి ఇక్కడ మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని అందుకోసం 20ఎకరాల స్థలం కేటాయించి అన్ని వసతులతో అద్భుతమైన కళాశాల నిర్మించాలని కృషి చేశామని కానీ దురదృష్టం ప్రభుత్వం కోల్పోవడం వల్ల అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు.కె.సి.ఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విశేషమైన మార్పులు తీసుకురావడం వల్ల తెలంగాణ సుభిక్షంగా మారిందని అన్నారు. విద్యార్థినులను పేరు పేరున పరిచయం చేసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.శరణ్య అనే విద్యార్థి మాట్లాడుతూ మీ కృషివల్ల మేము ఇక్కడ చదువుకుంటున్నామని లేకపోతే తల్లిదండ్రులకు ఆర్థిక భారమై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని అందుకు మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్,విజయ్ కుమార్,ఉంగ్లం. తిరుమల్,నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్, చిట్యాల.రాము, బాగ్యరాజ్,శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేతనైతే పాతబస్తీలో పన్నులు వసూలు చేయండి

- శ్రీరాములు అందెల

- పేద ప్రజలపై వేసిన ఇంటి పన్నుల భారం వెంటనే తగ్గించాలి




**మీర్‌పేట్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి మరియు ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేద ప్రజల పై పెంచిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరై తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలపై ఇంటి పన్నుల రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెను భారం మోపుతుందని ధ్వజమెత్తారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా పెంచిన పన్నులపై భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా పోరాటం చేసిందని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలలలో అప్పటి బి ఆర్ ఎస్ కంటే అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి పేద ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే ప్రజల పక్షాన రోడ్డెక్కి పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. చేతనైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాతబస్తీలో అధికారులను ఇంటింటికి తిరుగుతూ పన్నులు వసూలు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆస్తి పన్నును వెంటనే తగ్గించకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెండ్యాల నరసింహ, కీసర గోవర్ధన్ రెడ్డి, నీలా రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, ఇంద్రవత్ రవి నాయక్, కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఎం బాలకృష్ణ, చవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, గౌరీ శంకర్, అనిత ప్రభాకర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, విజయలక్ష్మి రాజు, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, సోమేశ్వర్, సూల ప్రభాకర్, ధ్యాసాని తిరుపతిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రాములు, విక్కీ సాగర్, సత్తయ్య, సుధాకర్ నేత, కొత్త రాజేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# రంజాన్ పవిత్రమైన మాసం

-అన్ని మతాలు చెప్పేది ఒక్కటే... మనుషులందరు సోదర భావంతో మెలగాలి

-సమాజంలో అందరూ సోదరభావంతో మెలగాలి.


-మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

-పీర్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ మోబిన్ ఘోరీ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.



**ఫరూఖ్ నగర్, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని, సమాజంలో అందరూ సోదర భావంతో మెలగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం పీర్లగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ మోబిన్ ఘోరీ ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. రంజాన్ మాస విశిష్టతను మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ముస్లిం సోదరసోదరిమనులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లో భూకంపం



**హైదరాబాద్ మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** అరుణాచల్ ప్రదేశ్‌లోని బిచోమ్ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో స్వల్ప భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేల్‌పై 2.8 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. ఇది తక్కువ తీవ్రత కలిగి ఉండటంతో పెద్దగా ప్రభావం చూపలేదని స్పష్టం చేసింది.

# జర్నలిస్టులు, పూజారుల కోసం ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

– ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ , మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ గ్రామాల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టులు తగిన వనరులు లేకుండా జీవనం సాగిస్తున్నారని, వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, నిరుపేద బ్రాహ్మణులు (పూజారులు) తక్కువ వేతనాలతో, చాలీచాలి జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితులను గుర్తించి, వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని రాజేష్ రెడ్డి ప్రతిపాదించారు. ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ద్వారా, ఈ వర్గాల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు




**వెల్దండ, మార్చి 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)** వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా వెల్దండ పోలీసులు చేసిన అరెస్టులపై బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పోలే అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఈ అరెస్టులు ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని ఆరోపించారు. పోలే అశోక్ మాట్లాడుతూ, రైతులకు రుణమాఫీ, రైతుబంధు నిధుల పంపిణీ, కళ్యాణ్ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అదేవిధంగా, బిఆర్ఎస్ నాయకులు జంగిలి నిరంజన్, జ్యోతి నిరంజన్, కొమ్ము నాగయ్య, శేఖర్, అంజయ్య, సాయిలు, వెంకటయ్య, రవి, జగన్, గోరేటి రాజు తదితరులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఈ చర్యలు బిఆర్ఎస్ పార్టీని దెబ్బకొట్టే ప్రయత్నంగా పేర్కొన్నారు.

# పోల్కంపల్లి ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన కేవీఎన్ రెడ్డి

**వంగూర్, మార్చి 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి పోల్కంపల్లి ప్రీమియర్ లీగ్ (పిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు, అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యామ మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాద మోని రమేష్ గౌడ్, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవో బ్రాహ్మంచారి హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తలారి రవీంద్రనాథ్, సల్వాది రాజశేఖర్, భాష మోని లక్ష్మణ్, ఎండి జావిద్, ఎండి షఫీ మరియు పలువురు గ్రామ యువకులు ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు భాగస్వామ్యం అయ్యారు. అదేవిధంగా, వంగూరు మండలంలోని ఎంపిడీవో కార్యాలయం ఆవరణలో సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కేవీయన్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశినేని పండిత్ రావు, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, జనార్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా సాధికారత, మహిళల ఆర్థిక అభివృద్ధిపథకాలు వంద శాతం అమలు అయ్యే విధంగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి

**వనపర్తి,మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
మహిళా సాధికారత, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు జిల్లాలో వంద శాతం విజయవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఉదయం సీఈఓ, సెర్ప్ దివ్య దేవరాజన్, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యుబిఐడి సదరం, భర్త/భార్య చనిపోయిన వారికి వృద్ధాప్య పెన్షన్ అమలు, శాశ్వత వలసలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఎస్.హెచ్‌జి గ్రూపుల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టడం, జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు, ఆర్‌సెటి పనులు వేగవంతం చేయడం, ఎస్.హెచ్‌జి గ్రూపులకు రుణ బీమా మరియు మరణ బీమా సదుపాయం అమలు అనే అంశాలపై. జిల్లా కలెక్టర్లతో చర్చించి తగు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ వనపర్తి జిల్లాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న అన్ని పథకాలు పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి., జడ్పి సి. ఈ.ఓ ను సూచించారు. వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో ఐ.కే.పి సభ్యులకు అత్యధికంగా కొనుగోలు కేంద్రాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి మండలంలో ఒక గోదాం, రైస్ మిల్లు ఏర్పాటు చేసే విధంగా మహిళా సంఘాలకు ప్రోత్సహించాలని చెప్పారు. జిల్లాలో మహిళల ద్వారా ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం కేటాయించి అది త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మహిళా సంఘాలకు పాఠశాల విద్యార్థుల యూనిఫారం కుట్టేందుకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని, జూన్ 2 నాటికి ఒక జత యూనిఫారం కుట్టి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



**ఇందిర మహిళా శక్తి బజార్ ఏర్పాటు**
జిల్లాలో ఇందిరా మహిళా శక్తి బజారు ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉత్పత్తి అయ్యే లేదా జిల్లాకు బ్రాండ్ పేరు ఉన్న వస్తువులు ఈ మహిళా బజారులో అమ్మే విధంగా మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ స్థానంలో యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు ఇచ్చే విధంగా సదరం స్లాట్ లు ఏర్పాటు చేసి దివ్యాంగులు అందరికీ యు.బి. ఐ.డి కార్డులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్ర సామగ్రి కావాలంటే మెడికల్ సూపరింటెండెంట్ తో మాట్లాడి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. నైపుణ్య వంతులైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించుకోవాలని సూచించారు. వృద్ధాప్య పింఛన్లు నిరుపేద కుటుంబంలోని 57 సంవత్సరాల వయసు దాటిన వారికి ఒకరికి వృద్ధాప్య పింఛను ఇవ్వడం జరుగుతుందనీ, వారికి భర్త గాని భార్య గాని చనిపోతే భర్త లేదా భార్యకు వృద్ధాప్య పింఛను బదలాయించాలని ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామం, మండలం వారీగా చనిపోయిన వృద్ధాప్య పింఛను దారుల నివేదిక తెప్పించుకోవాలని సూచించారు. అదేవిధంగా మూడు నెలల కంటే ఎక్కువ కాలం పింఛను తీసుకోకుండా శాశ్వత వలస పోయిన వారి వివరాలు సేకరించాలని సూచించారు.

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్)**
ఈ పథకం కింద స్వయం సహాయక సంఘంలో ఉన్న సభ్యుల కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే రూ. 20,000 లు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, వనపర్తి జిల్లాలో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

**రుణ భీమా, ప్రమాద భీమా**
ఈ పథకం కింద స్వయం సహాయక సభ్యురాలు ప్రమాద వశాత్తూ మరణించిన లేక శాశ్వత అంగ వైకల్యం పొందిన రూ. 10 లక్షల భీమా అందించడం జరుగుతుందని, జిల్లాలో ఎవరైనా సభ్యురాలు ప్రమాద వశాస్తు మరణిస్తే వారికి భీమా సౌకర్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ**
గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ, స్వయం ఉపాధికి అవసరమైన శిక్షణ ఇవ్వడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎం ఓ ఆర్ డి) ద్వారా ఇది ప్రారంభించబడినది. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్పాన్సర్ బ్యాంకుల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే ఈ సంస్థను త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. గ్రామీణ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా వారిని వ్యవస్థాపకులుగా మార్చవచ్చన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. గ్రామీణాభివృద్ధి శాఖ ఉమాదేవి, డి.పి.యం అరుణ, ఎల్.డి యం కౌశల్ కిషోర్ పాండే, డి. ఈ. ఒ మొహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ అనుమతి లేకుండా నిరసనలేంటి?

**-హరీశ్‌రావు సభలో సెల్‌ఫోన్‌తో ఫొటోలు తీయడం సభా ఉల్లంఘనే**
**- సోషల్‌మీడియాలో సభపై అసత్య ప్రచారాలు చేయించడమేంటి?**
**- బీఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోండి : విప్ ఆది శ్రీనివాస్**
**- పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం : స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**



**హైదరాబాద్ మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
స్పీకర్ అనుమతి లేకుండా బీఆర్ఎస్ సభ్యులు సభలోనూ, శాసనసభ లాబీలు, ఆవరణలోనూ నినాదాలు చేయడం, నిరసన తెలపడం సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. సభలో సభ్యుడై ఉండ సభ జరుగుతుంటే బుధవారం రాత్రి బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు సెల్‌ఫోన్ ద్వారా ఫొటోలు తీయడాన్ని తప్పుబట్టారు. సభలో ఫొటోలు తీయడం నిషేధం అని తెలిసీ ఫొటోలు తీయడమేంటని నిలదీశారు. లాబీల్లో నినాదాలు చేసిన, శాసనసభ ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపిన ఫొటోలు బయటి ప్రపంచానికి విడుదల చేయడం, సభపై అసత్యప్రచారాలు చేయించడం దుర్మార్గమన్నారు. సోషల్‌మీడియా ద్వారా ప్రచారం చేయడం, ఎస్టేట్ గ్రూపులో ఫొటోలు వేయడం సభా సాంప్రదాయాల ఉల్లంఘన కిందకు వస్తుందని చెప్పారు. సభలో ఫొటోలు తీయడమేంటి? చైర్ అంటే గౌరవం లేదా? సీఎం అంటే గౌరవం లేదా? అని నిలదీశారు. మాట్లాడే ప్రతిసారీ హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హరీశ్‌రావు ప్రతి దానిపైనా అబద్ధాలే మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి పదం వాడొచ్చోలేదోగానీ వారిపై కొరడా ఝులిపించాలని కోరుతున్నానన్నారు. బీఆర్ఎస్ సభ్యులకు స్పీకర్ తగిన సమయం ఇస్తున్నారనీ, మళ్లీ ఇతర సభ్యులు మాట్లాడుతుంటే రన్నింగ్ కామెంట్లు ఏంటని అడిగారు. ఇది మంచి పద్ధతి కాదన్నారు. తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ..పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. సభా కార్యక్రమాలకు విరుద్ధంగా అలాంటి కార్యక్రమాలు చేయడం సరిగాదన్నారు.


# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## 25వేల కిలోమీటర్ల మేర ఫోర్‌లైన్ రోడ్ల విస్తరణ




**న్యూఢిల్లీ మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
దేశంలో ఏటా 4.8లక్షల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని కేంద్ర మంత్రి గడ్కరీ ఇటీవల వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ.. రూ.6లక్షల కోట్లతో 16వేల కి.మీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. రూ.10లక్షల కోట్లతో 25వేల కి.మీ మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అవి పూర్తైన తర్వాత రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

# దంచికొడుతున్న ఎండలు



**హైదరాబాద్, మార్చి 27 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.



ఈ వేసవి కాలం ... కాసిన్ని మంచి నీళ్లు
మేడ మీద / ఇంటి బయట పెట్టి
– మూగ జీవాల దాహం తీరుద్దాం ...
మనుషులకే కాదు మూగ జీవాలకు కూడా చలివేంద్రం అవసరమే...
–నీల రవీందర్ షాద్ నగర్